# శ్రీమద్భగవద్గీత :9 వ అధ్యాయం

# రాజవిద్యారాజగుహ్యయోగం



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.


Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225


WWW.SRICHALAPATHIRAO.COM


పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# ఓం శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః

# శ్రీమద్భగవద్గీత

# అథ నవమోధ్యాయః

# రాజవిద్యారాజగుహ్యయోగః

**శ్రీ భగవానువాచ:**

శ్లో|| ఇదంతు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే|
జ్ఞానం విజ్ఞాన సహితం యజ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్|| (1)

**తా||** భగవానుడంటున్నాడు: ఇదిగో అత్యంత రహస్యమైన విజ్ఞానంతో కూడిన జ్ఞానాన్ని అసూయలేనివాడవు గనుక నీకు చెప్పబోతున్నాను. దీనిని తెలుసుకుంటే అశుభం నుండి విడుదల పొందుతావు.

శ్లో|| రాజవిద్యా రాజగుహ్యం పవిత్ర మిద ముత్తమం|
ప్రత్యక్షా వగమం ధర్మ్యం సుసుఖం కర్తు మవ్యయం|| (2)

**తా||** ఇది రాజవిద్య, రాజగుహ్యం, పవిత్రమైనది, ఉత్తమమైనది. ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చును, ధర్మమైనది, అభ్యసించటం తేలిక. నిలకడగా ఉంటుంది.

శ్లో|| అశ్రద్ధ ధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప! |
అప్రాప్యమాం నివర్తంతే మృత్యుసంసార వర్త్మని || (3)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా||** పరులను తపింపజేసే ఓ అర్జునా! ఈ ధర్మం(బ్రహ్మజ్ఞానం)లో విశ్వాసం లేని మానవులు నన్నుపొందలేక ఈ జననమరణరూప మృత్యుసంసారం లోనికే తిరిగివస్తారు.

శ్లో|| మయాతతమిదం సర్వం జగదవ్యక్త మూర్తినా|
మత్ స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః|| (4)

**తా||** ఈ సమస్త జగత్తు అవ్యక్తరూపంలో ఉండే నా చేత వ్యాపించబడియున్నది. సమస్తభూతాలు నాయందు నిలిచి ఉన్నవి. నేను వాటియందు లేను.

శ్లో|| నచ మత్ స్థాని భూతాని పశ్యమే యోగమైశ్వరం|
భూత భృన్నచ భూతస్థః మమాత్మా భూత భావనః|| (5)

**తా||** భూతములేవీ నాయందు లేవు. నా యోగమహిమను చూడు. నా చైతన్యమే భూతాలను సృష్టిస్తున్నది, భూతాలను రక్షిస్తున్నది. అయినప్పటికీ భూతాలలో నేనులేను.

శ్లో|| యథాఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్ర గోమహాన్|
తథా సర్వాణి భూతాని మత్ స్థానీత్యుపధారయ|| (6)

**తా||** ఏ ప్రకారంగా సర్వత్రా సంచరించే ప్రచండవాయువు నిత్యమూ ఆకాశంలోనే ఉంటుందో అలాగే అన్ని ప్రాణులు నాలోనే ఉన్నాయని తెలుసుకో.

**శ్లో|| సర్వభూతాని కౌంతేయ! ప్రకృతిం యాంతి మామికాం|**

**కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహం|| (7)**

**తా||** కుంతీ కుమారా! అర్జునా! జీవుళ్ళందరూ కల్పక్షయం అయినప్పుడు నా స్వాధీనంలో ఉన్న ప్రకృతిని (మాయను) పొందుతారు. తిరిగి కల్పప్రారంభంలో వాళ్ళని నేను విసిరి వేస్తుంటాను (సృష్టిస్తుంటాను).

**శ్లో|| ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః|**

**భూతగ్రామ మిమం కృత్స్నం అవశం ప్రకృతేర్వశాత్|| (8)**

**తా||** ప్రకృతికి వశులైయున్న ఈ సమస్త ప్రాణికోటిని, నా మాయను అవలంబించి మళ్ళీ మళ్ళీ నేను సృజిస్తూ ఉంటాను.

**శ్లో|| నచమాం తాని కర్మాణి నిబధ్నంతి ధనంజయ!|**

**ఉదాసీన వదాసీనం అసక్తం తేషు కర్మసు|| (9)**

**తా||** ధనంజయా! ఆ కర్మల యందు ఏమాత్రం ఆసక్తి లేకుండా ఉదాసీనంగా (నిర్లిప్తంగా) ఉంటాను గనుక ఆ కర్మలు (జీవసృష్టి) నన్ను బంధించవు.

**శ్లో|| మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరం|**

**హేతు నాఽనేన కౌంతేయ! జగద్విపరి వర్తతే|| (10)**

**తా||** నా అధ్యక్షతన ప్రకృతియే చరాచర ప్రపంచాన్ని సృష్టిస్తున్నది. ఓ కౌంతేయా! ఈ కారణం చేతనే జగత్తు తిరిగి తిరిగి వస్తున్నది.

**శ్లో|| అవజానంతి మాం మూడాః మానుషీ తను మాశ్రితం|**

**పరంభావ మజానంతః మమభూత మహేశ్వరం|| (11)**

**తా||** సర్వప్రాణికోట్లకు నియామకుడనైన నా యొక్క సర్వోన్నత తత్త్వాన్ని తెలుసుకోలేని మూఢులు నన్ను మానవదేహం ధరించిన వానిగా మాత్రం తలంచి అలక్ష్యం చేస్తున్నారు.

**శ్లో||** మోఘాశా మోఘ కర్మాణః మోఘజ్ఞానా విచేతసః|
రాక్షసీ మాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః || (12)

**తా||** వ్యర్థమైన ఆశలుగలవారు, దండగ మారి కర్మకాండ, ప్రవృత్తి గలవారు వ్యర్థమైన జ్ఞానం గలవారు, జ్ఞానహీనులైన మూఢులు మోహాన్ని కలిగించే రాక్షస సంబంధమైన, ఆసురిక సంబంధమైన స్వభావాన్ని ఆశ్రయించిన వారవుతారు.

**శ్లో||** మహాత్మా నస్తు మాం పార్థ! దైవీం ప్రకృతి మాశ్రితాః|
భజంత్య నన్య మనసః జ్ఞాత్వా భూతాది మవ్యయం|| (13)

**తా||** అర్జునా! మహాత్ములైతే దైవీ ప్రకృతిని ఆశ్రయించిన వార్తె, జీవుళ్ళకు ఆదియై, నాశనంలేని నన్ను తెలుసుకొని అన్యచింతనలులేని మనస్సుతో సేవిస్తారు.

**శ్లో||** సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః|
నమస్యంతశ్చమాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే|| (14)

**తా||** ఎల్లప్పుడూ నన్ను కీర్తిస్తూ, దృఢమైన నిష్ఠతో సాధనచేస్తూ, భక్తితో నాకు నమస్కరిస్తూ, నిత్యయుక్తులై ఉపాసిస్తూ ఉంటారు.

**శ్లో|| జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే|**

**ఏకత్వేన పృథక్త్వేన బహుధావిశ్వతో ముఖం|| (15)**

**తా||** మరి కొందరు మహాత్ములు సర్వాంతర్యామినైన నన్ను అద్వైత భావముతోను, ద్వైత భావముతో వివిధ రూపాలతోను, జ్ఞానయజ్ఞము చేతను పూజిస్తూ ఉపాసిస్తున్నారు.

**శ్లో|| అహంక్రతు రహం యజ్ఞః స్వధాఽహమహ మౌషధం|**

**మంత్రోఽహ మహమేవాజ్యం అహమగ్నిరహం హుతం|| (16)**

**తా||** నేను క్రతువును, నేను యజ్ఞాన్ని, పితరుల కర్పించే అన్నం నేను, హోమం చేసే మూలికలు నేను, నేను మంత్రాన్ని, ఆజ్యాన్ని కూడా నేనే, నేను అగ్నిని, హోమకర్మలో అర్పించే ఆహుతులు నేనే.

**శ్లో|| పితాఽహ మస్య జగతః మాతాధాతా పితామహః|**

**వేద్యం పవిత్ర మోంకారః ఋక్సామ యజురేవచ|| (17)**

**తా||** ఈ జగత్తుకు నేను తండ్రిని, తల్లిని, కర్మఫలదాతను, తాతను. తెలియబడవలసిన పవిత్రమైన ఓంకారాన్ని, ఋక్, సామ, యజుర్వేదాలు నేనే.

**శ్లో|| గతిర్భర్తా ప్రభుస్సాక్షీ నివాసశ్శరణం సుహృత్|**

**ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజ మవ్యయం|| (18)**

**తా||** పరమలక్ష్యం, భరించేవాడు, ప్రభువు, జరిగే వాటిని చూచే సాక్షి, సర్వానికీ నిలయం, శరణం, ఆప్తుడను, సృష్టి స్థితి లయాలు, ఆధారం, అవ్యయబీజం నేనే.

**శ్లో|| తపామ్యహ మహం వర్షం నిగృహ్ణా మ్యుత్సృ జామిచ|**

**అమృతం చైవ మృత్యుశ్చ సదస చ్చాహ మర్జున!|| (19)**

**తా||** అర్జునా! ఎండకాయించేదీ, వర్షాన్ని నిలుపు చేసేదీ, కురిపించేదీ నేనే. అమృతాన్ని మరియు మృత్యువును అలాగే సత్తు, అసత్తులు కూడా నేనే.

**శ్లో|| త్రైవిద్యామాం సోమపాః పూతపాపాః**

**యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే|**

**తే పుణ్య మాసాద్య సురేంద్రలోకం**

**అశ్నంతి దివ్యాన్ దివిదేవభోగాన్|| (20)**

**తా||** త్రివేదులు సోమపానంతో పవిత్రులై, నన్ను యజ్ఞాల ద్వారా పూజించి, స్వర్గ భోగాలను కోరుకుంటారు. వారు పుణ్యాలకు ఫలితంగా స్వర్గలోకాన్ని చేరుకొని, అక్కడ దివ్యమైన దేవభోగాలను అనుభవిస్తారు.

**శ్లో|| తేతం భుక్త్వా స్వర్గలోకం విశాలం**

**క్షీణే పుణ్యే మర్త్య లోకం విశంతి|**

**ఏవం త్రయీ ధర్మ మనుప్రపన్నాః**

**గతాగతం కామకామా లభంతే|| (21)**

**తా||** వారు ఆ విశాలమైన స్వర్గలోకంలో దివ్యభోగాలు అనుభవించి, చేసుకున్న పుణ్య కర్మఫలం ఖర్చై పోవటంతో ఈ భూలోకంలోకి ప్రవేశిస్తారు. ఈ ప్రకారంగా కామ్యఫలాలనిచ్చే వేదోక్త కర్మలను అనుష్టించే కామదాసులు రాకపోకలతో కూడిన జననమరణాలను పొందుతూ ఉంటారు.

**శ్లో||** అనన్యాశ్చింత యంతో మాం యేజనాః పర్యుపాసతే|
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం|| (22)

**తా||** అనన్యమైన చిత్తంతో నన్ను చింతిస్తూ ఎవరు పరిపూర్ణంగా ఉపాసిస్తారో, నిత్యయుక్తులైన అట్టివారి యోగక్షేమాలను నేనే భరిస్తాను (వహిస్తాను).

**శ్లో||** యేప్యన్య దేవతా భక్తాః యజంతే శ్రద్ధయాఽన్వితాః|
తేఽపి మామేవ కౌంతేయ! యజంత్య విధి పూర్వకం|| (23)

**తా||** కౌంతేయా! అన్యదేవతల భక్తులైనా సరే ఎవరైతే శ్రద్ధతో కూడిన వారై ఆరాధిస్తారో వారు కూడా అస్తవ్యస్తంగానైనా నన్నే ఆరాధించిన వారౌతున్నారు.

**శ్లో||** అహం హి సర్వయజ్ఞానాం భోక్తాచ ప్రభురేవచ|
నతుమాం అభిజానంతి తత్త్వే నాతశ్చ్య వంతితే|| (24)

**తా||** నేనే అన్ని యజ్ఞాలకు భోక్తను, అధిపతిని. అయితే వారు నన్ను తెలుసుకోనందున అసలు తత్త్వం నుండి దిగజారిపోతున్నారు.

**శ్లో||** యాంతి దేవవ్రతా దేవాన్
పితౄన్ యాంతి పితృవ్రతాః|
భూతాని యాంతి భూతేజ్యాః
యాంతి మద్యా జినోఽపిమాం|| (25)

**తా||** దేవతలను ఆరాధించే వాళ్ళు దేవతలను చేరుకుంటారు. పితరులను సేవించేవారు పితరులను చేరుకుంటారు. భూతాలను పూజించే వారు



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

భూతాలను చేరుకుంటారు. నన్ను ఆరాధించేవారు మాత్రం నన్నే చేరుకుంటారు.

**శ్లో|| పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యా ప్రయచ్ఛతి|**
**తదహం భక్త్యుపహృతం అశ్నామి ప్రయతాత్మనః|| (26)**

**తా||** ఆకునో, పువ్వునో, ఫలాన్నో, జలాన్నో ఎవరైతే నాకు భక్తితో సమర్పిస్తారో, అట్టి నిర్మల చిత్తుడు భక్తితో సమర్పించిన వాటిని నేను ఆరగిస్తాను. (స్వీకరిస్తాను).

**శ్లో|| యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసియత్|**
**యత్తపస్యసి కౌంతేయ! తత్కురుష్వ మదర్పణం|| (27)**

**తా||** అర్జునా! నీవు ఏమిచేస్తావో, ఏది తింటావో, ఏయజ్ఞం చేస్తావో, ఏదానం చేస్తావో, ఏతపస్సును చేస్తావో వాటిని నాకర్పించు.

**శ్లో|| శుభాశుభ ఫలై రేవం మోక్ష్యసే కర్మబంధనైః|**
**సన్యాసయోగ యుక్తాత్మా విముక్తో మాముపైష్యసి|| (28)**

**తా||** ఈ ప్రకారంగా సన్యాస యోగంతో కూడిన మనస్సు గలవాడవై, పుణ్యపాపములే ఫలములుగా గల కర్మబంధనాల నుండి విడుదల పొంది నన్ను పొందగలవు.

**శ్లో|| సమోఽహం సర్వభూతేషు నమేద్వేష్యోఽస్తి నప్రియః|**
**యే భజంతి తుమాం భక్త్యా మయితే తేషు చాప్యహం|| (29)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**తా||** సమస్త భూతములందు నేను సమంగా ఉన్నాను. నాకు ద్వేషింపదగిన వాడుగాని ప్రేమించవలసిన వాడుగాని లేడు. ఎవరైతే నన్ను భక్తితో భజిస్తారో వారు నాలో ఉంటారు. నేను వాళ్ళలో ఉంటాను.

శ్లో|| అపిచేత్సు దురాచారః భజతే మా మనన్య భాక్|
సాధురేవస మంతవ్యః సమ్యగ్వ్యవసితో హిసః|| (30)

**తా||** పరమ దుర్మార్గుడైనప్పటికి నన్ను అనన్యభక్తితో సేవిస్తే - భజిస్తే అతడు సాధువుగానే పరిగణించబడతాడు. ఎందుకంటే అతడు స్థిరమైన మనో నిశ్చయం కలిగి ఉన్నాడు గనుక.

శ్లో|| క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి|
కౌంతేయ! ప్రతిజానీహి నమే భక్తః ప్రణశ్యతి|| (31)

**తా||** కౌంతేయా! అతడు వెంటనే ధర్మాత్ముడై శాశ్వత శాంతిని పొందుతాడు. నా భక్తుడు ఎన్నటికీ నశించడని చాటించు.

శ్లో|| మాంహి పార్థ! వ్యపాశ్రిత్య యేఽపిస్యుః పాపయోనయః|
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః తేఽపి యాంతి పరాంగతిం|| (32)

**తా||** అర్జునా! పాపయోనులందు జన్మించిన వారుగాని, స్త్రీలు వైశ్యులు శూద్రులు గాని ఎవరైనా సరే నన్ను ఆశ్రయించినచో వారు కూడా పరమగతిని పొందుతారు.

**శ్లో||** కింపునర్బ్రాహ్మణాః పుణ్యాః భక్తా రాజర్షయ స్తథా|
అనిత్య మసుఖం లోకం ఇమం ప్రాప్య భజస్వమాం|| (33)

**తా||** ఇక పుణ్యాత్ములైన బ్రాహ్మణులు, భక్తులైన రాజర్షుల గురించి మరల చెప్పవలసిన పని ఏమున్నది? అనిత్యము, దుఃఖమయము అయిన ఈ లోకంలో పుట్టావు. నన్ను సేవించు.

**శ్లో||** మన్మనా భవ మద్భక్తః మద్యాజీ మాం నమస్కురు|
మామే వైష్యసి యుక్త్వైవం ఆత్మానం మత్పరాయణః|| (34)

**తా||** నీ మనస్సు నాకు అర్పించు; నా భక్తుడివికా; నన్ను ఆరాధించు. నాకు నమస్కరించు. ఈ ప్రకారంగా మనస్సును నాయందే చేర్చి నన్నే పరమలక్ష్యంగా పెట్టుకో. నన్నే చేరుకుంటావు.

**గద్యం :** ఓం తత్సత్ ఇతి శ్రీమద్భగవద్గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం, యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే రాజవిద్యా రాజగుహ్య యోగోనామ నవమోఽధ్యాయః||

# Audio CD, Video DVD, Book, Pen Drive, External Hard Disk రూపములలో క్రింద వివరించిన గ్రంథములు (సంపూర్ణ వ్యాఖ్య సహితంగా) మావద్ద అందుబాటులో గలవు

**I. మహాభారతం :** ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం.... శాంతిపర్వం; జీవనసత్యాలు; ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది; కర్ణుడు; ప్రశ్నలు – సమాధానములు ; మహాభారతంలోని రామాయణం;

**II. ఆధ్యాత్మిక గ్రంథములు :** కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, శ్రీ శంకరాద్వైత వ్యాసమాల, ప్రశ్నలు - సమాధానములు;

**III. ప్రకరణ గ్రంథములు :** తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం

**IV. శ్రీమద్భగవద్గీత :** 1-18 అధ్యాయములు

**V. ఉపనిషత్తులు :-** ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మి, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక

**VI.భక్తి:** శ్రీమద్భాగవతం,శ్రీనారదభక్తిసూత్రములు,శ్రీకృష్ణఅష్టోత్తరశతనామావళి

**VII. బ్రహ్మసూత్రములు :** శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు

**VIII. గురువు :** శ్రీ గురుగీత, గురువు యొక్క అవసరము, ఆషాడ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం

**IX. సాధనలు :** పరమార్థ సాధనలు, సమాధి అభ్యాసం

**X. ఇతర గ్రంధములు :** మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్థ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సో2హం భావన ద్వారా ముక్తి

**XI. మరెన్నో ఇతర గ్రంధములు**

WWW.SRICHALAPATHIRAO.COM

**Please Contact :**

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 9538858115**